సత్యం శివం సుందరం
శ్రీ సరస్వతీ విద్యాపీఠము

# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

సంపుటి : 50  సంచిక : 06  వెల : రూ. 18/-  పుటలు : 36

శ్రీ పరాభవ నామ సంవత్సరం, అధిక జ్యేష్ఠ-నిజ జ్యేష్ఠ మాసములు జూన్ : 2026

## 100% ఫలితాలతో దూసుకు పోతున్న శిశుమందిరాలు



584/600
జి. మహాలక్ష్మి
కల్వకుర్తి



595/600
కె. చైత్ర
సరస్వతీనగర్



582/600
శ్రీ వర్ధన్ దేశపాండే
సరస్వతీనగర్



582/600
ఎం. కీర్తిచంద్రిక
సరస్వతీనగర్



577/600
బి. వెంకట హరిణి
భీంగల్



577/600
ఎ. సుప్రీత
కామారెడ్డి



577/600
ఇందన మోహనరూప
కూకట్‌పల్లి



576/600
శ్రీవైష్ణవి
బడంగ్‌పేట



576/600
మల్లెల సాయి స్మైలిక
భీంగల్



576/600
నీలి దీక్షిత
కోరుట్ల



576/600
బి. మల్లేశ్వరీ
శారదాధామము



576/600
సీహెచ్. జయవర్ధన్
శ్రీశారదాధామము



575/600
పిట్ల లక్ష్మి ప్రణతి
భీంగల్



575/600
పి. కావ్యశ్రీ
సరస్వతీనగర్



573/600
పోతనోల్ల రోహిత
భీంగల్



573/600
నిచ్చమొల్ల కావ్య
భీంగల్



573/600
మసాల కస్తూరి
భీంగల్



570/600
కొండ హర్షిత
భీంగల్



562/600
ఆకుల నిత్యశ్రీ
భీంగల్



570/600
బి. ఆంజనేయులు
కల్వకుర్తి



568/600
మన్కపురం రాజశ్రీ
ఆదర్శనగర్

# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

కలియుగాబ్ది-5128, శాలివాహన శక సం. 1948, శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ-నిజ జ్యేష్ఠ మాసములు

సంపుటి : 50, సంచిక : 06 , జూన్ 2026 , పుటలు : 36, వెల : రూ.18/-

సంపాదకులు

**డా॥ అన్నదానం వేం. సుబ్రహ్మణ్యం**

ప్రచురణ కర్త

**పసర్తి మల్లయ్య**

**సంపాదకమండలి**

రావుల సూర్యనారాయణ

రమా విశ్వనాథన్

గోపగోని సప్తగిరి

అన్నావఝ్ఝల శ్రీనాథ్

పతకమూరి శ్రీనివాసరావు

శ్రీమతి అనఘా వెంకటలక్ష్మి

**ముద్రణ**

సాయి లిఖిత ప్రింటర్స్, ఖైరతాబాద్,

హైదరాబాద్–500004

**డి.టి.పి.**

**స్ఫూర్తి గ్రాఫిక్స్**

శ్రీ సరస్వతీ విద్యాపీఠము,

ఖైరతాబాద్, హైదరాబాద్ – 500004

**స్ఫూర్తి చందా వివరములు**

**స్ఫూర్తి వార్షిక చందా రూ॥ 220-00 లు**

యం.ఓ./ డి.డి. ద్వారా

శ్రీ సరస్వతీ విద్యాపీఠము పేరున

క్రింది చిరునామాకు పంపగలరు.

**శ్రీ సరస్వతీ విద్యాపీఠము**

ఇ.నెం. 6-3-597/ఎ/7,

వేంకటరమణ కాలనీ,

ఖైరతాబాద్, హైదరాబాద్ – 500 004.

**ఫోన్ : 040-23316160, 23316084**

**e - mail :sphoortissvp@gmail.com**


## అమృతవాణి

శ్లో॥ గౌరవం ప్రాప్యతే దానాత్ । న తు విత్తస్య సంచయాత్ ॥

స్థితిరుచ్చైః పయోదానాం । పయోధినా మధః స్థితిః ॥

**భావము :** లోకంలో మనుష్యులకు దానం చేస్తేనే గౌరవం కలుగుతుంది. ధనాన్ని కూడ బెట్టడం వలన కలగదు. మేఘాలు వర్షించి నీటినిస్తున్నాయి. కనుక అవి పై స్థానంలో ఉంటున్నాయి. సముద్రం మాత్రం నీటిని కూడ బెడుతున్నాయి. కాబట్టే వాటి స్థానం క్రిందనే ఉంటున్నది.

## ఈ సంచికలో . . .


సంపాదకీయము ... 04

చదువు, సంస్కారాల కేంద్రాలు–శిశుమందిరాలు... 05

శ్రీసరస్వతీ విద్యాపీఠం–తెలంగాణ

10వ తరగతి పరీక్ష ఫలితాలు ... 07

కలిసి ఉంటే కలదు బలం ... 13

చిత్రమాలిక ... 17

శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు ... 21

లోకజ్ఞానం – 211 ... 22

'పిల్లల చదువు' సమస్య–సమాధానం ... 23

పిల్లలకు ఎలా నేర్పించాలి? ... 25

జ్ఞాన కాంతి...మన సంస్కృతి ... 27

విద్యాభారతి–ఆంధ్రప్రదేశ్

10వ తరగతి పరీక్ష ఫలితాలు ... 28

వార్తలు ... 33



Printed & Published by **Pasarti Mallaiah** on behalf of Sri Saraswathi Vidya Peetham (Owner) and Printed at **Sai Likhita Printers**, # 6-2-959, D.B.Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyd - 500004 and Published at Sri Saraswathi VidhyaPeetham, # 6-3-597/A/7, Venkataramana Colony, Khairatabad, Hyd - 500004 (Publication Place) Editor : **Dr. Annadanam Venkata Subrahmanyam.**

# భారతాభివృద్ధిలో గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు

ఇటీవల భారత ప్రభుత్వం సముద్రయాన వ్యూహంలో మూలస్తంభంగా వుండేలా, ప్రతి దశలో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, గిరి జనుల సంక్షేమాన్ని సంరక్షిస్తూ మౌలిక సదుపాయాలను విస్తరించేలా స్వీకరించిన గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు నిజంగా అభినందనీయం. దేశ రక్షణ దృష్ట్యా కూడ అత్యంతావశ్యకం. ప్రస్తుతం భారత దేశంలో పెద్ద కంటైనర్ నౌకలకు సరియైన సౌకర్యం లేని కారణంగా సరుకులో అత్యధిక భాగాన్ని కొలంబో, సింగపూర్, కాంగో వంటి విదేశీ ఓడరేవులపై ఆధారపడి మళ్లించవలసివస్తోంది. ఆ కారణంగా వ్యూహాత్మకంగాను ఆదాయపరంగాను బలహీనమవుతూ వస్తున్నాం. ఇప్పుడీ నికోబార్ ప్రాజెక్టు చేపట్టడం ద్వారా మన జాతీయ భద్రతను పెంపొందించు కుంటూ విదేశీ ఆధారాన్ని తగ్గించుకుంటూ ఆర్థికాభివృద్ధిని వేగ వంతం చేసుకునే అవకాశముంటుంది. స్వదేశి పోర్టు అభివృద్ధిని సాధించుకున్న వాళ్ల మవుతాం. దీని కారణంగా పర్యాటక రంగాభివృద్ధి కూడ జరుగుతుంది.

దేశ భౌగోళిక, రాజకీయ పరిణామాల దృష్ట్యా చూసినప్పటికీ ఇది మలక్కా జలసంధికి సమీపాన ఉన్నందున సముద్ర రవాణాను పర్యవేక్షించడానికి, ఇండో ఫసిఫిక్ ప్రాంతంలో శక్తిని ప్రదర్శించడానికి దోహదపడుతుంది. ముఖ్యంగా చైనా తన ఉనికిని విస్తరించుకుంటున్న యీ సమయంలో మన దేశ సముద్ర భద్రతకు ఇదొక గొప్ప రక్షణ కవచమవుతుంది. ఈ దీవులు మయన్మార్, థాయ్‌లాండ్, ఇండోనేషియా, బంగ్లాదేశ్ సముద్ర సరిహద్దులను పంచుకుంటాయి. ఈ గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు భౌగోళికంగా, వ్యూహాత్మకంగా, దౌత్య పరంగా ముప్పేట సముద్ర శక్తిగా అభివృద్ధి చెందుతున్న భారతదేశానికి ప్రతిరూపంగా నిలుస్తుంది. అండమాన్, నికోబార్ దీవులు కీలక పాత్ర పోషిస్తాయనడంలో సందేహమేమాత్రము లేదు.

లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తన అజ్ఞానం కారణంగా యీ ప్రాజెక్టు పై తీవ్రమైన అరోపణలు చేయడం విడ్డూరంగా ఉంది. ప్రతిపక్షనాయకుడు దేశాభివృద్ధి విషయం వచ్చినప్పుడు హుందాగా వ్యవహరించాలి. తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలి గాని ప్రజలను తప్పు దోవ పట్టించేలా అవాకులు, చెవాకులు మాట్లాడకూడదు. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ, సోమనాథ ఛటర్జీ, అటల్‌బిహారీ వాజ్‌పేయ్ లాంటి ఉత్తమపార్లమెంటేరియన్ల గురించి తెలుసుకొనైనా మాట్లాడుతుంటే గౌరవ ప్రదంగా ఉంటుందిగాని అభివృద్ధి నిరోధకంగా ప్రతిపక్ష నాయకుని పాత్ర ఉండకూడదు. అనుభవజ్ఞులైన సాయుధ దళాధికారులు కూడ ఈ ప్రాజెక్టు సముద్ర భద్రతకు కీలకమని చెప్పి సమర్థిస్తూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలతో విభేదించారు.

మూడు వైపుల సముద్ర జలాలతో ముత్యాల హారంగా ప్రకాశిస్తున్న భారతదేశ సముద్రయానాన్ని కట్టడి చేయడానికి ప్రయత్నిస్తున్న చైనా దేశం నుండి మన సముద్ర ప్రయోజనాలను కాపాడు కోవాలి. మన ఆర్థిక మండలాలను రక్షించుకోవాలి. ఏ విద్రోహ శక్తులనుండి అవాంతరాలు కలుగకుండా చూసుకోవాలి. 77 యేళ్ళుగా నిర్లక్ష్యం చేస్తూ వచ్చాము. ఇప్పుడీ అభివృద్ధి ప్రాజెక్టును పూర్తి చేసుకోవడం మన తక్షణ కర్తవ్యం.

★

ముఖ చిత్రకథనం

# చదువు, సంస్కారాల కేంద్రాలు శిశుమందిరాలు



- డా॥ అన్నదానం వేం.సుబ్రహ్మణ్యం

**చదవని వాడ జ్ఞుండగు**
**చదివిన సదసద్వివేక చతురత గలుగున్**
**చదువంగ వలయును జనులకు**
**చదివించెద నిన్ను నార్యులయొద్ద చదువుము తండ్రీ !**

**అ**ని భాగవతంలో పోతన చెప్పారు. అజ్ఞానం తొలగిపోవాలంటే చదువు కోవాలి. చదువు కోవడం వల్ల మంచి చెడుల వివేకం కలుగుతుంది. అంటే తను చూస్తున్న సమాజంలో యేది మంచి యేది చెడు అనేది తెలుసుకోగలిగి మంచిని ఆచరించడమే వివేకం అంటారు. దానితో పాటు చాతుర్యం అంటే పనిలో నైపుణ్యం కూడ పెంపొందుతుంది. కాబట్టి జనులందరూ చదువు కోవాలి. అప్పుడే వివేకవంతులతో కూడిన సమాజం నిర్మాణ మవుతుంది. అటువంటి సమాజాన్ని నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే శ్రీసరస్వతీ విద్యాపీఠం విద్యారంగంలో అడుగులు ముందుకు వేస్తోంది. దేశవ్యాప్తంగా విద్యాభారతి ఆ పనిని కొనసాగిస్తోంది. అయితే అందరు చదువుకోవాలని కూడ అందులో చెప్పారు. అంటే అందరికీ విద్య అందుబాటులో ఉండాలి. బీద, మధ్య, ఉన్నత తరగతుల వాళ్లందరూ కలిసి చదువుకోవాలి. సాందీపుని గురుకులంలో శ్రీకృష్ణకుచేలులు కలిసి చదువుకున్నారు. ఆ విధంగా విద్యాలయాలుండాలని మార్గ దర్శనం. శ్రీ సరస్వతీశిశుమందిరాలు అందరికోసం ఉన్నాయి. ఆర్థికంగా అందరికీ అందుబాటులో ఉన్నాయి. అందుకే శిశుమందిరాలను సమాజం స్వాగతించింది. స్వీకరించింది. సహకరిస్తోంది.

స్వతంత్ర్యం వచ్చిన నాటి నుండి భారత దేశం లోని విద్యావ్యవస్థ విద్యార్థులలో వివేకాన్ని కలిగించే రీతిలో పాఠ్య ప్రణాళికను రూపొందించుకుంటూ వచ్చిందా? అని ప్రశ్నించుకుంటే దానికి సమాధనం లేదనే చెప్పవలసి వస్తుంది. దేశ స్వాతంత్ర్య పోరాటం జరిగే రోజుల్లో దేశభక్తిని విద్యార్థులలో రగిలించడానికి జాతీయ విద్యాలయాలను కొందరు జాతీయ నాయకులు ప్రారంభించారు. అంటే దేశభక్తి, దైవభక్తి, సంస్కృతి పట్ల భక్తి ఇవన్నీ విద్య ద్వారానే సంక్రమిస్తాయి. కాబట్టి వీటిని కలిగించే విద్యే నిజమైన విద్య. స్వతంత్రం సిద్ధించాక గూడ మన విద్యా వ్యవస్థలో వీటికి తావివ్వలేదు సరిగదా! తిలోదకాలిచ్చారు. ఆ దుష్పరిణామం నేడు ప్రజాజీవనంలో మనకు కనిపిస్తోంది కూడ. **సాక్షరా విపరీతాశ్చేత్ కేవలం రాక్షసా** అని సూక్తి. అంటే సాక్షరులు అనగా విద్యావంతులు విరుద్ధమైన చేష్టల ద్వారా రాక్షసులుగా మారుతారని వాక్యార్థం. సాక్షరా పదాన్ని తిరగరాసి చదివితే రాక్షసాగానే మారుతుంది గదా! ఈనాడు సమాజంలో ఏరంగంలో చూసినా అవినీతి విలయతాండవం చేస్తోంది. సమాజ జీవనంలో కూడ సంస్కారాలు బలహీనమై పోతున్నాయి. నేరాలు ఘోరాలు అధికమవుతున్నాయి. ఇలా విలువలు పతనం కావడానికి కారణమేమిటని లోతుగా పరిశీలించి చూస్తే విలువలతో కూడిన విద్యాలోపమే అని స్పష్టంగా తెలుస్తుంది.

పూర్వపు రోజుల్లో మనిషికి చదువు– సంస్కారం రెండూ రావాలనే వారు. అంతకు పూర్వం సంస్కృతి ఉంటే చాలు చదువు దానంతట అదే వస్తుందనే వారు. మరి ఇప్పటి రోజుల్లో చదువు వస్తే చాలు వాళ్ళ బాగోగులు వాళ్లే చూసుకుంటారని అంటున్నారు. నేడు విలువలకు ప్రాధాన్యత తగ్గి పోతోంది. మార్కులు–ర్యాంకులే చూస్తున్నారు. ఫలితంగా గుణాలు బ్లాంకులై పోతున్నాయి. అయితే కాల చక్రం తిరుగుతుంటుంది. క్రిందకు వెళ్లిన రాయి తిరిగి పైకి వస్తుంది.

చదువు సంస్కారాలు రెండూ అవిభాజ్యాలు. సంస్కారాల వల్ల చదువు అబ్బాలి. చదువు వల్ల సంస్కారాలు కలగాలి. అటు వంటి విద్యా విధానము, పాఠ్యాంశాలుండాలి. బోధకులు కూడ ఉండాలి.

మన విద్యావిధానంలో ఇది కొరవడింది. ఈ లోటును పూరించడానికే శ్రీ సరస్వతీ విద్యాపీఠం పాఠశాలలను ప్రారంభించి నడిపిస్తోంది. అయితే ప్రభుత్వ పాఠ్యగ్రంథాలను బోధిస్తున్నప్పటికీ బోధనా పద్ధతుల్లో విలువలను, సంస్కారాలను బోధించేలా ఆచార్యులకు ప్రశిక్షణనిస్తూ మార్గదర్శనం చేస్తోంది. దాంతో పాటు "సదాచారము" అనే పేరుతో విలువలతో కూడిన ప్రత్యేక పాఠ్య ప్రణాళికను రూపొందించి 1వ తరగతి నుండే ఆ విషయాలను ప్రత్యేకంగా బోధిస్తూ విలువలతో కూడిన విద్య, సంస్కారాలతో కూడిన విద్య నందిస్తూ ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దడంలో సఫలీకృతమవుతూ వస్తోంది. శిశు మందిరాలలో చదువుకున్న లక్షలాది మంది విద్యార్థులు దేశవిదేశాల్లో వివిధ రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని సాధికారకంగా, నిస్సందేహంగా చెప్పవచ్చు.

శరీరంలో ఒక భాగం లావుగా ఉంటే దానిని బలం అనరు. రోగం అంటారు. అలాగే విద్యార్థులలో కూడ సమగ్ర వికాసం జరగాలి. శరీరము, మనస్సు, బుద్ధులు, వికసించాలి. ప్రాచీన ఋషులు చెప్పినా, నేటి విజ్ఞాన వేత్తలు చెప్పినా పంచకోశములు విద్యార్థిలో వికసించాలనే చెప్తుంటారు. అవే అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములు. వీటికి శరీరము, ప్రాణము, మనస్సు, బుద్ధి, చిత్తము అనేవి ఆధారములు. వీటిని సమగ్రముగ వికసింపజేస్తేనే మానవుని వికాసము జరుగుతుంది.

శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఈ పంచకోశ వికాసము కొరకు శారీరక, బౌద్ధిక, మానసిక, వైజ్ఞానిక విద్యా ప్రణాళికలను ప్రత్యేకంగా రూపకల్పన చేసి ఉత్తమ, శ్రేష్ఠ, యోగ్య, వ్యక్తులను నిర్మాణం చేసే దిశలో విద్యాలయాలను నిర్వహిస్తోంది. వివేకానందుడాశించి నట్లు ఆధ్యాత్మికత భూమికగా ఉన్న సాంకేతిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ శిశు మందిరాలు నడుస్తున్నాయి. కొన్ని సం॥ల క్రితం వరకు తెలుగు మాధ్యమంలో రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించిన శిశుమందిరాలు నేడు ఇంగ్లీషు మీడియంలో గూడ 100% ఫలితాలతో రాష్ట్ర స్థాయి పోటీలలో నిలవగలిగిన స్థాయిలో విద్యార్థులు విద్యా విజ్ఞానాలను సముపార్జించుకుంటున్నారు. కాల ప్రవాహాన్ని బట్టి, సమాజము యొక్క ఆకాంక్ష, అపేక్షల కనుగుణంగా భారతీయత, నైతిక, సాంస్కృతిక విలువల భూమికగా విద్యనందించే కృషి శిశుమందిరాలలో నేడు జరుగుతున్నది. 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు, 550కి పైగా మార్కులు సాధించిన ఎందరో విద్యార్థులు నేడు శిశుమందిరాల ప్రగతికి ఉదాహరణగా కనిపిస్తున్నారు. నేడు ఆంగ్ల మాధ్యమంలో శిశుమందిరాలు నడుస్తున్నా విలువలు, సంస్కారాలు, బలహీనపడకుండా జాగ్రత్త వహిస్తూ మోడ్రన్ ఎడ్యుకేషన్ ఆన్ భారతీయ వాల్యూస్ **(MODERN EDUCATION ON BHARATEEYA VALUES)** అనే రీతిలో అభివృద్ధి పథంలో ముందుకు వెడతున్నాయి. నేటి 10వ తరగతి పరీక్షా ఫలితాలే అందుకొక తార్కాణం. మున్ముందు శివుమందిరాలు మరింత అభివృద్ధి చెందాలని, సమాజం చేయూతనిస్తుందని ఆశిద్దాం ! ★

---

## మడకశిర :-



561/600
పి.నిఖిల్
మడకశిర



559/600
బి.రోహిత్ గౌడ్
మడకశిర



542/600
బి.సి.నవ్యశ్రీ
మడకశిర



532/600
కె.ప్రణతి
మడకశిర



530/600
టి.కె.దాక్షాయణి
మడకశిర



508/600
కె.యస్.తేజస్విని
మడకశిర

## శ్రీ సరస్వతీ విద్యాపీఠం (రి) హైదరాబాద్

**10 వ తరగతి ఫలితములు (విభాగ్ క్రమశ:)-2025-26 29.04.2026**

| క్ర. సం | పాఠశాల | మీడియం | మొత్తం సంఖ్య | A1 | A2 | B1 | B2 | C1 | C2 | D1 | E | ఉత్తీర్ణతా శాతం | పాఠశాల ప్రథమ | పొందిన గుణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | **పాలమూరు విభాగ్** | | | | | | | | | | | | | |
| 1 | నారాయణపేట | తె.మీ. | 54 | 0 | 21 | 24 | 6 | 3 | 0 | 0 | 0 | 100.0 | కె. శ్రీ వర్ష | 520 |
| 2 | పాలమూరు | ఇం.మీ. | 19 | 0 | 16 | 0 | 3 | 0 | 0 | 0 | 0 | 100.0 | డి. భవ్య | 542 |
| 3 | వీరన్నపేట | ఇం.మీ. | 17 | 0 | 12 | 5 | 0 | 0 | 0 | 0 | 0 | 100.0 | యం.గౌతమి | 537 |
| 4 | కల్వకుర్తి | ఇం.మీ. | 48 | 9 | 23 | 11 | 3 | 2 | 0 | 0 | 0 | 100.0 | జి.మహాలక్ష్మి | 584 |
| 5 | వనపర్తి | ఇం.మీ. | 23 | 2 | 2 | 18 | 1 | 0 | 0 | 0 | 0 | 100.0 | కె.మణికంఠ | 563 |
| | మొత్తం | | **161** | **11** | **74** | **58** | **13** | **5** | **0** | **0** | **0** | | | |
| | **సంగారెడ్డి విభాగ్** | | | | | | | | | | | | | |
| 6 | వి.భా.రామచంద్రాపురం | ఇం.మీ. | 29 | 3 | 22 | 4 | 0 | 0 | 0 | 0 | 0 | 100.0 | వలందేశి నందిత | 559 |
| 7 | వి.భా.యల్.ఐ.జి. | ఇం.మీ. | 107 | 42 | 44 | 17 | 4 | 0 | 0 | 0 | 0 | 100.0 | పి.రక్షిత | 583 |
| 8 | వి.భా.టౌన్‌షిప్ | ఇం.మీ. | 61 | 3 | 27 | 19 | 7 | 5 | 0 | 0 | 0 | 100.0 | నందిక శ్రావణి రెడ్డి | 557 |
| 10 | తాండూర్ | ఇం.మీ. | 27 | 0 | 10 | 11 | 4 | 0 | 0 | 0 | 2 | 93.0 | యస్. వరలక్ష్మి | 504 |
| | నారాయణఖేడ్ | ఇం.మీ. | 6 | 2 | 0 | 1 | 2 | 0 | 0 | 0 | 1 | 83.0 | బి.మధుప్రియ | 553 |
| | కులబ్‌గూర్-సంగారెడ్డి | ఇం.మీ. | 22 | 0 | 12 | 8 | 1 | 1 | 0 | 0 | 0 | 100.0 | వి.వినూతన | 539 |
| 11 | పటాంచెరు | ఇం.మీ. | 36 | 12 | 15 | 7 | 2 | 0 | 0 | 0 | 0 | 100.0 | రోషిణికుమారి | 569 |
| | మొత్తం | | **288** | **62** | **130** | **67** | **20** | **6** | **0** | **0** | **3** | | | |
| | **ఇందూర్ విభాగ్** | | | | | | | | | | | | | |
| 12 | కామారెడ్డి | ఇం.మీ. | 63 | 11 | 40 | 9 | 3 | 0 | 0 | 0 | 0 | 100.0 | ఎ.సుప్రిత | 577 |
| 13 | భీంగల్ | ఇం.మీ. | 65 | 25 | 40 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 100.0 | బి.వెంకట హరిణి | 577 |
| | మొత్తం | | **128** | **36** | **80** | **9** | **3** | **0** | **0** | **0** | **0** | | | |
| | **ఆదిలాబాద్ విభాగ్** | | | | | | | | | | | | | |

శ్రీ సరస్వతీ విద్యాపీఠం (రి) హైదరాబాద్

**10 వ తరగతి ఫలితములు (విభాగ్ క్రమశ:)-2025-26 29.04.2026**

| క్ర.సం | పాఠశాల | మీడియం | మొత్తం సంఖ్య | A1 | A2 | B1 | B2 | C1 | C2 | D1 | E | ఉత్తీర్ణతా శాతం | పాఠశాల ప్రథమ | పొందిన గుణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 14 | భైంసా-కిసాన్‌గల్లి | ఇం.మీ. | 28 | 2 | 10 | 12 | 4 | 0 | 0 | 0 | 0 | 100.0 | యల్.సాయిప్రియ<br>కె.దీపిక | 555<br>555 |
| 15 | భైంసా-సుభద్రానిలయం | ఇం.మీ. | 64 | 8 | 38 | 14 | 3 | 1 | 0 | 0 | 0 | 100.0 | ఎ.శ్రీవిద్య | 572 |
| 16 | ముథోల్ | ఇం.మీ. | 18 | 0 | 11 | 7 | 0 | 0 | 0 | 0 | 0 | 100.0 | సి. హెచ్.సాహితి<br>బి.గంగుతాయి | 540<br>540 |
| 17 | నిర్మల్-బుధవార్‌పేట | ఇం.మీ. | 7 | 0 | 4 | 2 | 1 | 0 | 0 | 0 | 0 | 100.0 | సిహెచ్.ప్రమీల | 521 |
| 18 | ఆదిలాబాద్ | ఇం.మీ. | 66 | 3 | 23 | 26 | 12 | 1 | 0 | 0 | 1 | 98.5 | యన్.రితిష | 574 |
| 19 | ఆదర్శనగర్ -నిర్మల్ | ఇం.మీ. | 3 | 1 | 2 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 100.0 | యం.రాజశ్రీ | 568 |
| | మొత్తం | | **186** | **14** | **88** | **61** | **20** | **2** | **0** | **0** | **1** | | | |
| | **మంచిర్యాల విభాగ్** | | | | | | | | | | | | | |
| 20 | ఆసిఫాబాద్ | తె.మీ. | 16 | 0 | 1 | 5 | 4 | 5 | 1 | 0 | 0 | **100.0** | షిండె శేఖర్ | 506 |
| 21 | చెన్నూర్ | ఇం.మీ. | 4 | 0 | 1 | 0 | 3 | 0 | 0 | 0 | 0 | **100.0** | బొంతల రనవి | 539 |
| 22 | మంచిర్యాల | ఇం.మీ. | 20 | 2 | 9 | 9 | 0 | 0 | 0 | 0 | 0 | **100.0** | రాజేషమ్ | 547 |
| 23 | రాంపూర్ | ఇం.మీ. | 58 | 3 | 22 | 22 | 11 | 0 | 0 | 0 | 0 | **100.0** | బోడకుంట అరుణ్‌తేజ | 564 |
| | మొత్తం | | **98** | **5** | **33** | **36** | **18** | **5** | **1** | **0** | **0** | | | |
| | **కరీంనగర్ విభాగ్** | | | | | | | | | | | | | |
| 24 | కరీంనగర్ | ఇం.మీ. | 44 | 4 | 20 | 11 | 7 | 2 | 0 | 0 | 0 | **100.0** | ఉమ్మరెడ్డి నిశ్విత | 570 |
| 25 | కేశవపురం | ఇం.మీ. | 70 | 5 | 42 | 17 | 4 | 2 | 0 | 0 | 0 | 100.0 | చిల్క సహస్ర | 560 |
| 26 | వేములవాడ | ఇం.మీ. | 11 | 0 | 7 | 3 | 0 | 1 | 0 | 0 | 0 | 100.0 | చిలుక శ్రీనిజ | 537 |
| 27 | తడ్కపల్లి | ఇం.మీ. | 58 | 1 | 21 | 18 | 15 | 3 | 0 | 0 | 0 | 100.0 | యస్.శరత్ చంద్ర | 547 |
| 28 | జగిత్యాల | ఇం.మీ. | 16 | 2 | 11 | 2 | 0 | 0 | 0 | 0 | 1 | 93.8 | రొండి చిరుతేజ | 556 |
| 29 | కోరుట్ల | ఇం.మీ. | 27 | 7 | 10 | 9 | 0 | 0 | 0 | 0 | 1 | 96.3 | యన్. దీక్షిత | 576 |
| | మొత్తం | | **226** | **19** | **111** | **60** | **26** | **8** | **0** | **0** | **2** | | | |
| | **ఖమ్మం విభాగ్** | | | | | | | | | | | | | |
| 30 | భద్రాచలం | తె.మీ. | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | 100.0 | పి.కార్తీక్ | 534 |
| | మొత్తం | | **6** | **0** | **1** | **2** | **1** | **2** | **0** | **0** | **0** | | | |
| | **భాగ్యనగర్ విభాగ్** | | | | | | | | | | | | | |

## శ్రీ సరస్వతీ విద్యాపీఠం (రి) హైదరాబాద్

## 10 వ తరగతి ఫలితములు (విభాగ్ క్రమశ:)-2025-26 29.04.2026

| క్ర. సం | పాఠశాల | మీడియం | మొత్తం సంఖ్య | A1 | A2 | B1 | B2 | C1 | C2 | D1 | E | ఉత్తీర్ణతా శాతం | పాఠశాల ప్రథమ | పొందిన గుణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 32 | వెంకటరమణనగర్ | ఇం.మీ. | 11 | 0 | 3 | 4 | 0 | 4 | 0 | 0 | 0 | 100.0 | యస్. సంజన | 487 |
| 33 | ఖైరతాబాద్ | ఇం.మీ. | 14 | 2 | 2 | 3 | 4 | 3 | 0 | 0 | 0 | 100.0 | టి. నిహారిక | 554 |
| 34 | కేశవనగర్ | ఇం.మీ. | 15 | 0 | 6 | 9 | 0 | 0 | 0 | 0 | 0 | 100.0 | మనోజ్ఞ శర్మ | 537 |
| 35 | కార్వాన్ | ఇం.మీ. | 19 | 0 | 1 | 6 | 8 | 3 | 0 | 0 | 1 | 95.2 | ఎ. వర్షిత్ | 501 |
| 36 | కందికల్‌గేట్ | ఇం.మీ. | 23 | 1 | 5 | 13 | 2 | 0 | 0 | 0 | 2 | 91.3 | యస్. సీతీష్ | 547 |
| 37 | ఉప్పుగూడ | ఇం.మీ. | 8 | 0 | 2 | 5 | 1 | 0 | 0 | 0 | 0 | 100.0 | దోర్నాల ప్రశాంతి | 530 |
| 38 | సరస్వతీనగర్ | ఇం.మీ. | 55 | 8 | 26 | 20 | 1 | 0 | 0 | 0 | 0 | 100.0 | కె. చైత్ర | 595 |
| 39 | శ్రీశారదాధామము | ఇం.మీ. | 78 | 12 | 35 | 22 | 8 | 1 | 0 | 0 | 0 | 100.0 | బి.మల్లీశ్వరి | 576 |
| 40 | బడంగ్‌పేట | ఇం.మీ. | 52 | 4 | 14 | 18 | 12 | 0 | 0 | 0 | 4 | 92.0 | శ్రీవైష్టని | 576 |
| 41 | షాద్‌నగర్ | ఇం.మీ. | 12 | 0 | 4 | 5 | 1 | 2 | 0 | 0 | 0 | 100.0 | యన్.తేజస్విని | 503 |
| 42 | కూకట్‌పల్లి | ఇం.మీ. | 18 | 2 | 4 | 7 | 4 | 1 | 0 | 0 | 0 | 100.0 | యల్.మోహన రూప | 577 |
| 43 | కుషాయిగూడ | ఇం.మీ. | 15 | 0 | 4 | 8 | 3 | 0 | 0 | 0 | 0 | 100.0 | యం.మనస్విని | 528 |
| | మొత్తం | | **320** | **29** | **106** | **120** | **44** | **14** | **0** | **0** | **7** | | | |

| | | | | | | | | | | | | Percentage |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | పాలమూరు విభాగ్ | | 161 | 11 | 74 | 58 | 13 | 5 | 0 | 0 | 0 | **100.0** |
| 2 | సంగారెడ్డి విభాగ్ | | 288 | 62 | 130 | 67 | 20 | 6 | 0 | 0 | 3 | **99.0** |
| 3 | ఇందూర్ విభాగ్ | | 128 | 36 | 80 | 9 | 3 | 0 | 0 | 0 | 0 | **100.0** |
| 4 | ఆదిలాబాద్ విభాగ్ | | 186 | 14 | 88 | 61 | 20 | 2 | 0 | 0 | 1 | **99.5** |
| 5 | మంచిర్యాల విభాగ్ | | 98 | 5 | 33 | 36 | 18 | 5 | 1 | 0 | 0 | **100.0** |
| 6 | కరీంనగర్ విభాగ్ | | 226 | 19 | 111 | 60 | 26 | 8 | 0 | 0 | 2 | **99.1** |
| 7 | వరంగల్ & ఖమ్మం | | 6 | 0 | 1 | 2 | 1 | 2 | 0 | 0 | 0 | **100.0** |
| 8 | భాగ్యనగర్ విభాగ్ | | 320 | 29 | 106 | 120 | 44 | 14 | 0 | 0 | 7 | **97.8** |
| | **TOTAL** | | **1413** | **176** | **623** | **413** | **145** | **42** | **1** | **0** | **13** | **99.08** |

# శ్రీసరస్వతీ విద్యాపీఠం-తెలంగాణ

## 10వ తరగతి విద్యార్థుల పట్టిక - 2026

### విభాగ్ : పాలమూరు

| క్ర.సం. | విద్యార్థి పేరు | పాఠశాల | గుణములు |
|---|---|---|---|
| 1 | జి .మహాలక్ష్మీ | కల్వకుర్తి | 584 |
| 2 | బి.ఆంజనేయులు | కల్వకుర్తి | 570 |
| 3 | కె.శ్రీమహాలక్ష్మీ | కల్వకుర్తి | 558 |
| 4 | జి .పావని | కల్వకుర్తి | 553 |
| 5 | కె.అక్షయ | కల్వకుర్తి | 550 |
| 6 | ఎస్.శరశ్చంద్రా | కల్వకుర్తి | 545 |
| 7 | పి.మహేష్ | కల్వకుర్తి | 543 |
| 8 | ఎమ్.నందిని | కల్వకుర్తి | 539 |
| 9 | డి.సిద్దూగౌడ్ | కల్వకుర్తి | 538 |
| 10 | డి.సాయిచరణ్ | కల్వకుర్తి | 536 |
| 11 | బి.ప్రణీత | కల్వకుర్తి | 535 |
| 12 | ఎమ్.ఆకాష్ | పాలమూరు | 534 |
| 13 | టి.సుశాంత్ | కల్వకుర్తి | 533 |
| 14 | ఎమ్. పవన్ | పాలమూరు | 531 |
| 15 | వి.మిథాళి | కల్వకుర్తి | 527 |
| 16 | బి.సుస్మిత | కల్వకుర్తి | 526 |
| 17 | వై.శివ కుమార్ | కల్వకుర్తి | 524 |
| 18 | వి.సృజన్ కుమార్ | కల్వకుర్తి | 518 |
| 19 | ఆర్. సాయి కుమార్ | కల్వకుర్తి | 516 |
| 20 | యు.వినయ్ | పాలమూరు | 514 |
| 21 | కె.జగదీశ్వర్ గౌడ్ | కల్వకుర్తి | 513 |
| 22 | ఆర్.సాయిచరణ్ | కల్వకుర్తి | 513 |
| 23 | కె.సంతోష్ | పాలమూరు | 513 |
| 24 | కె.సంతోష్ | పాలమూరు | 513 |
| 25 | బి.శిరీష | కల్వకుర్తి | 512 |
| 26 | కె. స్నేహ | కల్వకుర్తి | 512 |
| 27 | కె.లక్ష్మణుడు | కల్వకుర్తి | 511 |
| 28 | ఎమ్. సుష్మ | కల్వకుర్తి | 510 |
| 29 | కె.అరుణ్ కుమార్ | పాలమూరు | 510 |
| 30 | డి.దివ్య | కల్వకుర్తి | 505 |
| 31 | వి.కీర్తన | పాలమూరు | 504 |
| 32 | ఎమ్.శ్రీనివాస్ | పాలమూరు | 504 |
| 33 | టి.భార్గవి | కల్వకుర్తి | 503 |
| 34 | ఎ.అరవింద్ | కల్వకుర్తి | 500 |

### విభాగ్ : సంగారెడ్డి

| | | | |
|---|---|---|---|
| 1 | మధుప్రియ | నారాయణఖేడ్ | 553 |
| 2 | పి. అర్చన | నారాయణఖేడ్ | 549 |
| 3 | వినూత్న | సంగారెడ్డి | 539 |
| 4 | కె.దీక్షిత | సంగారెడ్డి | 530 |
| 5 | కె.నందాకిషోర్ | సంగారెడ్డి | 530 |
| 6 | జి . ప్రవళిక | సంగారెడ్డి | 521 |
| 7 | ఎ.మల్లికార్జున | సంగారెడ్డి | 521 |
| 8 | కె.నవీన్ | సంగారెడ్డి | 520 |
| 9 | పి.శ్రీవైష్ణవి | సంగారెడ్డి | 513 |
| 10 | పి. సుధాంశ్ | సంగారెడ్డి | 513 |
| 11 | ఎమ్.ఎల్. దీపిక | సంగారెడ్డి | 513 |
| 12 | కె. అక్షయ | సంగారెడ్డి | 500 |

### విభాగ్ : ఇందూర్

| | | | |
|---|---|---|---|
| 1 | ఎ.సుప్రిత | కామారెడ్డి | 577 |
| 2 | మల్లెల సాయి స్మైలిక | భీమ్‌గల్ | 576 |
| 3 | పిట్ల లక్ష్మీ ప్రణతి | భీమ్‌గల్ | 575 |
| 4 | పోతనోల్ల రోహిత | భీమ్‌గల్ | 573 |
| 5 | నిచ్చమొల్ల కావ్య | భీమ్‌గల్ | 573 |
| 6 | మసాల కస్తూరి | భీమ్‌గల్ | 573 |
| 7 | కొంత హర్షిత | భీమ్‌గల్ | 570 |
| 8 | ఆకుల నిత్యశ్రీ | భీమ్‌గల్ | 570 |
| 9 | కె.వరుణ్‌తేజ | భీమ్‌గల్ | 567 |
| 10 | కె.వర్షిత్ | భీమ్‌గల్ | 566 |

| | | | |
|---|---|---|---|
| 11 | బి.నిహారిక | కామారెడ్డి | 566 |
| 12 | ఎన్. వర్షిణిప్రియ | కామారెడ్డి | 565 |
| 13 | ఎన్. స్పర్శిత | కామారెడ్డి | 565 |
| 14 | జి . కీర్తన | భీమ్‌గల్ | 564 |
| 15 | డి. మేఎతున | భీమ్‌గల్ | 564 |
| 16 | జె.కేతాన్ రెడ్డి | కామారెడ్డి | 564 |
| 17 | కె.నైసీ | భీమ్‌గల్ | 563 |
| 18 | పి. నిఖిల | భీమ్‌గల్ | 563 |
| 19 | ఎస్. సాయిచరణ్ | భీమ్‌గల్ | 562 |
| 20 | కె.చందాన | కామారెడ్డి | 562 |
| 21 | ఎ.శ్రీహర్షిత్ | కామారెడ్డి | 562 |
| 22 | సి. హెచ్.వర్షిత | భీమ్‌గల్ | 560 |
| 23 | ఎ. విపేత్నుష్ | భీమ్‌గల్ | 559 |
| 24 | ఎస్. స్వరణి | భీమ్‌గల్ | 559 |
| 25 | సిహెచ్. సంహిత | కామారెడ్డి | 557 |
| 26 | ఎస్. హరిణి | భీమ్‌గల్ | 556 |
| 27 | ఎం.నేహవర్ధణి | భీమ్‌గల్ | 556 |
| 28 | ఎ. మహేశ్వరి | భీమ్‌గల్ | 555 |
| 29 | ఎస్. శ్రీజ | భీమ్‌గల్ | 555 |
| 30 | ఆర్. చందాన | భీమ్‌గల్ | 554 |
| 31 | బి.సాయి ఈషాన్ | కామారెడ్డి | 554 |
| 32 | కె.శ్రీనిధి | భీమ్‌గల్ | 553 |
| 33 | పి.సమర్థ్ | కామారెడ్డి | 553 |
| 34 | బి.భువిజ | భీమ్‌గల్ | 551 |
| 35 | బి.నిత్యశ్రీ | భీమ్‌గల్ | 551 |
| 36 | జి .స్పందాన | భీమ్‌గల్ | 551 |
| 37 | డి.శ్రీకృతి | భీమ్‌గల్ | 551 |
| 38 | హెచ్.శాంతి | భీమ్‌గల్ | 548 |
| 39 | కె. తనిష్క | భీమ్‌గల్ | 548 |
| 40 | సి. హెచ్.నాగప్రణతి | భీమ్‌గల్ | 547 |
| 41 | సి. హెచ్.ప్రజ్వ | భీమ్‌గల్ | 547 |
| 42 | జి .జయంత్ | కామారెడ్డి | 546 |
| 43 | వి. మణికిరణ్ | భీమ్‌గల్ | 545 |
| 44 | జి .అక్షరశ్రీ | భీమ్‌గల్ | 541 |
| 45 | వి.మధుమిత | భీమ్‌గల్ | 541 |
| 46 | కె.వైష్ణిక | భీమ్‌గల్ | 541 |
| 47 | సిహెచ్. వేదాశ్రీ | కామారెడ్డి | 540 |
| 48 | కె.షరోన్ | కామారెడ్డి | 540 |
| 49 | ఓం శ్రీచండికావర్ణ | కామారెడ్డి | 535 |
| 50 | ఎస్.రిషిత్ | భీమ్‌గల్ | 533 |
| 51 | పి.ప్రణయశ్రీ | కామారెడ్డి | 533 |
| 52 | బి.కీర్తన | కామారెడ్డి | 532 |
| 53 | జి .అక్షయ | కామారెడ్డి | 532 |
| 54 | సి. హెచ్. దీపిక | భీమ్‌గల్ | 531 |
| 55 | బి.మిరీష | భీమ్‌గల్ | 531 |
| 56 | పి. హెనీ | భీమ్‌గల్ | 530 |
| 57 | కె.రాఎతువన్ | భీమ్‌గల్ | 530 |
| 58 | ఎస్.శ్రీనిత్ | భీమ్‌గల్ | 530 |
| 59 | జె.ఆశీష్ | భీమ్‌గల్ | 530 |
| 60 | ఎమ్.సర్వజ | కామారెడ్డి | 529 |
| 61 | పి.తేజశ్రీ | కామారెడ్డి | 529 |
| 62 | కె.మణికంఠ | కామారెడ్డి | 529 |
| 63 | కె.హర్షిత్ | భీమ్‌గల్ | 528 |
| 64 | కె.హృషికేశ్ | భీమ్‌గల్ | 528 |
| 65 | పి.మహా తేజస్వీ | కామారెడ్డి | 528 |
| 66 | డి.శ్రీ అక్షయ్ | కామారెడ్డి | 527 |
| 67 | ఎస్.అక్షర | భీమ్‌గల్ | 526 |
| 68 | బి. మహంతి | కామారెడ్డి | 526 |
| 69 | డి.హర్షిత్ | భీమ్‌గల్ | 525 |
| 70 | టి.సుశాంత్ | భీమ్‌గల్ | 524 |
| 71 | సీహెచ్.అక్షర | కామారెడ్డి | 522 |
| 72 | పి. దీప్తి | కామారెడ్డి | 521 |
| 73 | జి .శ్రీ శ్రావ్య | కామారెడ్డి | 520 |
| 74 | బి.అశ్విత్ | భీమ్‌గల్ | 519 |
| 75 | బి.శ్రీమాన్ నారాయణ | కామారెడ్డి | 519 |
| 76 | ఎన్.లక్ష్మీప్రసన్న | భీమ్‌గల్ | 518 |

| | | | |
|---|---|---|---|
| 77 | ఆర్.పణ్రవ్ | భీమ్‌గల్ | 518 |
| 78 | టి.ప్రణీత్ | భీమ్‌గల్ | 517 |
| 79 | బి.రామ్ నికేతన్ | కామారెడ్డి | 517 |
| 80 | ఎస్. వైష్ణవి | కామారెడ్డి | 517 |
| 81 | జి .నిషికాంత్ గౌడ్ | కామారెడ్డి | 515 |
| 82 | బి.వరుణ్ | భీమ్‌గల్ | 514 |
| 83 | డి. శ్రీజ | కామారెడ్డి | 514 |
| 84 | కె.వర్ధన్ రెడ్డి | కామారెడ్డి | 514 |
| 85 | డి.రుషిల్ రాజ్ | భీమ్‌గల్ | 513 |
| 86 | ఆర్. నితీష | కామారెడ్డి | 513 |
| 87 | ఎ.తేజేంద్రా కుమార్ | కామారెడ్డి | 513 |
| 88 | ఎ.నితీష్ గౌడ్ | భీమ్‌గల్ | 512 |
| 89 | బి.ప్రీతమ్ | భీమ్‌గల్ | 512 |
| 90 | జి .రణదీప్ | కామారెడ్డి | 512 |
| 91 | డి.వైష్ణవి | కామారెడ్డి | 512 |
| 92 | ఎ.లోకేశ్ | కామారెడ్డి | 511 |
| 93 | పి.రితిక | భీమ్‌గల్ | 509 |
| 94 | యు.సుమంత్ | భీమ్‌గల్ | 509 |
| 95 | వి.సాయి సమీక్ష | కామారెడ్డి | 509 |
| 96 | ఎమ్.ఇషాంత్ | కామారెడ్డి | 507 |
| 97 | వై.శ్రీతేజ | కామారెడ్డి | 506 |
| 98 | కె.ప్రణిత | భీమ్‌గల్ | 505 |
| 99 | సి.హెచ్.అక్షయ్ | భీమ్‌గల్ | 501 |
| 100 | ఎన్. అక్షయ | కామారెడ్డి | 500 |

**విభాగ్ : ఆదిలాబాద్**

| | | | |
|---|---|---|---|
| 1 | మస్కపురం రాజశ్రీ | ఆదార్శనగర్ | 568 |
| 2 | అన్నావార్ సాత్విక | ఆదార్శనగర్ | 530 |
| 3 | కొప్పుల నవ్య | ఆదార్శనగర్ | 528 |
| 4 | ప్రమీల | బుధవార్‌పేట | 521 |
| 5 | వర్షిణి | బుధవార్‌పేట | 515 |

**విభాగ్ : మంచిర్యాల**

| | | | |
|---|---|---|---|
| 1 | బి.అరుణ్ తేజ్ | మంచిర్యాల | 564 |
| 2 | టి. అభిరామ్ | మంచిర్యాల | 555 |
| 3 | రాజేశం | మంచిర్యాల | 547 |
| 4 | సీహెచ్. విక్రమ్ | మంచిర్యాల | 543 |
| 5 | ఆర్.అభిరామ్ | మంచిర్యాల | 543 |
| 6 | బి.రణవి | మంచిర్యాల | 539 |
| 7 | వి.శ్రీరామ్ | మంచిర్యాల | 538 |
| 8 | ఎమ్.శివకుమార్ | మంచిర్యాల | 538 |
| 9 | పి. వివేక్ | మంచిర్యాల | 537 |
| 10 | ఎస్.భీమ్ రావు | మంచిర్యాల | 533 |
| 11 | ఎ.సంజయ్ గౌడ్ | మంచిర్యాల | 532 |
| 12 | కె.వైష్ణవి | మంచిర్యాల | 527 |
| 13 | కె.మల్లికార్జున్ | మంచిర్యాల | 526 |
| 14 | ఎస్.రాంతువ | మంచిర్యాల | 525 |
| 15 | డి.పవన్ | మంచిర్యాల | 525 |
| 16 | ఎన్.షణ్ముఖ్ | మంచిర్యాల | 522 |
| 17 | బి.సందీప్ | మంచిర్యాల | 521 |
| 18 | కె.కృష్ణ | మంచిర్యాల | 520 |
| 19 | షాలిని | మంచిర్యాల | 519 |
| 20 | ఎన్.స్పందాన | మంచిర్యాల | 517 |
| 21 | సందీప్ | మంచిర్యాల | 517 |
| 22 | సి.ఆదిత్య | మంచిర్యాల | 512 |
| 23 | జి .రోహిత్ | మంచిర్యాల | 512 |
| 24 | సెండే శేఖర్ | ఆసిఫాబాద్ | 506 |
| 25 | ఎస్.శకర్ | మంచిర్యాల | 506 |
| 26 | ప్రవీణ్ | మంచిర్యాల | 501 |
| 27 | శ్రీ.జశ్వంత్ | మంచిర్యాల | 500 |

**విభాగ్ : కరినగర్**

| | | | |
|---|---|---|---|
| 1 | నీలి దీక్షిత | కోరుట్ల | 576 |
| 2 | బోగ తనుశ్రీ | కోరుట్ల | 567 |
| 3 | మంజు | కోరుట్ల | 562 |
| 4 | సి.హెచ్.సహస్ర | జమ్మికుంట | 560 |
| 5 | టి.నందిని | జమ్మికుంట | 557 |
| 6 | గంద్ర నిర్మలాదేవీ | కోరుట్ల | 557 |

(తరువాయి భాగం 14వ పుటలో...)

పద్య-పరమార్థం

# కలిసి ఉంటే కలదు బలం



ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి

**హి**ందూ ధర్మంలో శైవ-వైష్ణవ-సౌర-గాణాపత్య-శాక్తేయ-కాపాలికాది ఆరు మతాలు ముఖ్యమైనవని జగద్గురువు ఆదిశంకరులు ప్రకటించారు. 72 మతాలతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా, వ్యవహరిస్తున్న వారిని ఈ ఆరు మతాల్లో సుస్థిరంగా ఉండేట్టు చేసి ఆయన 'షణ్మత స్థాపనాచార్యులయ్యారు. అయినా బౌద్ధ-జైనాది మతాలు కూడా స్థిరపడ్డాయి.

ఏది యేమైనా ఆ విరాట్ (పరబ్రహ్మ) చైతన్యం ఒక్కటే అని, ఏ నామంతో పిలుచుకొన్నా ఆయనకే చేరుతుందని తత్వవేత్తలు నిర్ణయించారు. స్వామి వివేకానందులైతే, "మీరు ఏ దేవతను చూచినా దానికి మూలం ఓంకారం అనుకోండి. జాతిలో సంఘటిత శక్తి - ఏకాత్మ భావన నిర్మాణమవుతుంది" అన్నారు.

అయితే తెలుగునాట శైవ-వైష్ణవ భేదాలు వచ్చినప్పుడు, కవిబ్రహ్మ తిక్కన సోమయాజి 'హరిహరులిద్దరూ (శివకేశవులిద్దరూ) ఒక్కరే' అని హరిహరాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. మహమ్మదీయులు ఉత్తర భారతం నుండి దక్షిణం వైపుగా వస్తున్నప్పుడు, తిక్కన నెల్లూరు నుండి కాకతీయ రాజ్యం వైపు వచ్చి, ఓరుగల్లులో భారతాన్ని వినిపించి 'ధర్మం కొరకు పోరాడాలి' అనే సందేశాన్ని అందించారు.

ఆవిధంగానే కుతుబ్ షాహీల, ఆసఫ్ జాహీల పరిపాలనలో ధార్మిక, సాహిత్య, సంస్కృతులు అణచివేతకు గురైనప్పుడు, జానపద ప్రదర్శన కళల ద్వారా రామాయణ, భారత, భాగవత పురాణాల్లోని అనేక అంశాలను వీధుల్లో ప్రదర్శించి హిందువుల్లో ధర్మాన్ని జాగృతం చేశారు.

అలాగే నిజాం రాజ్యంలో 'తెలంగాణలో కవులే లేరు' అనే మాట వినిపించినప్పుడు, గోలకొండ పత్రికా సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి 354 మంది కవుల పద్య కవితల్ని 'గోలకొండ కవుల సంచిక'లో ప్రచురించారు. అంతేగాక 183 మంది ప్రాచీన కవులను కూడా పరిచయం చేశారు. తద్వారా తెలుగు భాషా చైతన్యానికి దోహదం చేశారు. అంతేగాక నాటి జనజీవన పరిస్థితులను, సమకాలీన ప్రజా జీవితంలో ఉండాల్సిన చైతన్యాన్ని ఈ సాహిత్యం ప్రతిబింబించింది.

అటువంటి పద్యాలతో హరిహరులిద్దరూ నాకిలా దర్శనమిస్తున్నారని స్తుతించిన శ్రీ శ్రీ ధర కృష్ణశాస్త్రి గారి పద్యాన్ని పరామర్శించి పరమార్థాన్ని అవగాహన చేసుకొందాం!

**సీ॥ విసము మెక్కినవాని మిసిమి మెక్కిన వాని**
**భజియింపగల మహా భాగ్యమబ్బె**
**కరిగూల్చువాని మకరిని గూల్చినవాని**
**సేవింపగల మహాశ్రీ లభించె**
**చర్మచేలము వాని భర్మచేలము వాని**
**వినుతింపగల మహావిభవ మొదలె**
**తెల్లమేన్గలవాని నల్లమేన్గలవాని**
**పూజింపగల గొప్ప పుణ్యమబ్బె**
**ఆ.వె॥ ఎద్దు నెక్కువాని గ్రద్దనెక్కెడువాని**
**మహికుమారజనకు మారజనకు**
**కన్నులార జూచు కలిమి మాకొనగూడె**
**నొక నెలవునందు నొక్కమారె.**

**భావం:-**

సముద్రంలో పుట్టిన విషాన్ని గ్రహించి తన గళంలో నిలిపిన శివుణ్ణి, వెన్న తిన్న విష్ణువును (శ్రీకృష్ణుణ్ణి) భజించే మహాభాగ్యం నాకు కలిగింది.

గజాసురుని (ఏనుగు రూపంలో ఉన్న రాక్షసుడిని) కూల్చిన శివుణ్ణి, మొసలి నుండి ఏనుగును రక్షించిన విష్ణువును సేవించే గొప్ప సంపద నాకు లభించింది.

గజచర్మాన్ని ధరించిన ఈశ్వరుణ్ణి, పీతాంబరం కట్టుకున్న నారాయణుణ్ణి ప్రార్థించే అపూర్వ భాగ్యం నాకు దక్కింది.

తెల్లటి శరీరం గల (పార్వతీపతి అయిన) శంకరుణ్ణి, నల్లటి దేహమున్న శ్రీహరిని పూజించే పుణ్యం నాకు అబ్బింది.

ఎద్దునెక్కిన లింగమయ్యనూ, గరుడుని (గ్రద్దను) ఎక్కిన రంగయ్యనూ, కుమారస్వామి తండ్రిని, మన్మథ దేవుణ్ణి కన్నా నా కన్నులారా చూసే మహావైభవం నాకు లభించింది.

ఇలా ఇద్దరినీ వేరువేరుగా కాదు, ఒకే రూపంలో చూచే సౌభాగ్యం నాకు కలిగింది.

"ఎద్దు నెక్కినవాడే లింగడు , బొల్లి గద్దనెక్కినవాడే రంగడు" అని జానపదులు పాడుకున్న పాట ఈ కవి విని ఉంటాడు.

ఆ భావనను కూడా ఇందులో చేర్చి శివకేశవులను ఒక్క రూపంలోనే దర్శింపజేశాడు కవి. ఈ పద్యాన్ని మాటిమాటికి మననం చేయాలి, హరిహరనాథుణ్ణి దర్శించాలి.

విషము – మిసిమి, కరిని – మకరిని, చర్మచేలం – భర్మచేలం, తెల్లమేను – నల్లమేను, ఎద్దు – గ్రద్ద, కుమారజనకుడు – మారజనకుడు... ఈ పదాలను ఎంత సాభిప్రాయంగా శివకేశవుల విషయంలో కవి ప్రయోగించాడో అర్థం చేసుకోవాలి. సరిగ్గా హరిహరంబగు రూపము దాల్చి , "విష్ణు రూపాయ నమశ్శివాయ" అని పలికాడు. నాటి పదమూడవ శతాబ్దంలోనే కవి తిక్కన ఈ మాటలు ప్రయోగించారు.

ఈ కాలంలో "నమో నమో ప్రియ భారతమాతా! నమో నమో జయమంగళ గీతా ! అమోఘ చరితవు ప్రమాద భరితవు! సమాన రహితవు చల్లని తల్లీ!" అని మాతృభూమిని దేవతగా కొలుస్తున్న కవి భావాన్ని మనం స్వీకరించాలి. దేశాన్ని, దేవుణ్ణి ఒకటిగా (అద్వైతంగా) భావించాలి.

"నమస్తే సదావత్సలే మాతృభూమే! త్వయా హిందూభూమే సుఖం వర్ధితో హమ్..."

దీనిని నిత్యం సంఘ ప్రార్థన చేయబట్టి వంద సంవత్సరాలైంది. ఆ దైవశక్తి ఈ మాతృభూమికి, ఈ భూమి పుత్రులకు కలగాలనే ఉద్దేశంతోనే, ఆయా దేశకాల పరిస్థితులననుసరించి వేదకాలం నుండి ఆధునిక కాలం వరకు మన యోగులూ, మన కవులూ, మన సంస్కర్తలూ, మన దేశభక్తులూ మనకు బోధిస్తూనే ఉన్నారు.

దేశ ప్రజానీకంలో కులాల పేరిట, మతాల పేరిట, సంప్రదాయాల పేరిట, పేద–ధనికుల పేరిట విభేదాలు సృష్టించే ప్రయత్నం జరుగుతున్న ఈ సందర్భంలో 'హరిహరాద్వైత' సందేశంతో సమాజం సంఘటితం కావాల్సిందే! దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపే ప్రయత్నం చేయాల్సిందే!! ★

---

(12వ పుట తరువాయి భాగం ...)

| | | | |
|---|---|---|---|
| 7 | ఆర్.చిరుతేజ | జగిత్యాల | 556 |
| 8 | ఎస్.హరిప్రియ | జమ్మికుంట | 552 |
| 9 | ఎ.వేంకటేష్ | జమ్మికుంట | 552 |
| 10 | చెల్లాజీ నవనీత్ | కోరుట్ల | 552 |
| 11 | సంకు లక్ష్మీనరసింహ | కోరుట్ల | 551 |
| 12 | ఎ.మధు | జగిత్యాల | 550 |
| 13 | కే.అతీంద్రా | జమ్మికుంట | 548 |
| 14 | ఎస్.శరశ్చంద్రా | తడ్కపల్లి | 547 |
| 15 | జి .శ్రీవర్ధన్ రెడ్డి | తడ్కపల్లి | 545 |
| 16 | ఆషాఢపు సంజన | కోరుట్ల | 544 |
| 17 | ఎమ్.మారుతి | జమ్మికుంట | 543 |
| 18 | ఎ.జశ్వంత్ | జమ్మికుంట | 541 |
| 19 | ఎ.రితేష్ | జమ్మికుంట | 541 |
| 20 | పిట్ట మనస్వినీ | కోరుట్ల | 538 |
| 21 | సీహెచ్.శ్రీనిజ | వేములవాడ | 537 |
| 22 | బి.మనీష్ | జగిత్యాల | 537 |
| 23 | ఎస్.ఆశ్రిత | జమ్మికుంట | 536 |
| 24 | జి .మహతి | జమ్మికుంట | 535 |
| 25 | యం.విష్ణుతేజ | జగిత్యాల | 535 |
| 26 | కె.కార్తీక్ | తడ్కపల్లి | 534 |

| | | | |
|---|---|---|---|
| 27 | యస్.మనోజ్ | జగిత్యాల | 533 |
| 28 | ఎమ్.ఆరాధన | వేములవాడ | 532 |
| 29 | ఎమ్.కౌశిక్ | జమ్మికుంట | 531 |
| 30 | యం.నితీష్ | జగిత్యాల | 531 |
| 31 | జి .సాయిచరణ్ | జమ్మికుంట | 530 |
| 32 | ఆర్.ప్రదీప్ | తద్కపల్లి | 529 |
| 33 | జి .రితిక | జమ్మికుంట | 528 |
| 34 | బి.అజయ్ | జమ్మికుంట | 528 |
| 35 | ఎస్.కార్తిక్ | జమ్మికుంట | 528 |
| 36 | కె.హరిణి | తద్కపల్లి | 528 |
| 37 | జె.శ్రీమాన్ | జమ్మికుంట | 527 |
| 38 | ఆర్.శ్రీవల్లి | జగిత్యాల | 527 |
| 39 | ఎస్.శశివర్ధన్ | జమ్మికుంట | 526 |
| 40 | పి.యశస్వీ | జమ్మికుంట | 526 |
| 41 | గుండేటి ప్రీతి | కోరుట్ల | 526 |
| 42 | ఎల్.సింధూ | తద్కపల్లి | 526 |
| 43 | ఎ.భరద్వాజ్ | తద్కపల్లి | 526 |
| 44 | కె.సృజన్ | జమ్మికుంట | 525 |
| 45 | సీహెచ్. చందానశ్రీ | వేములవాడ | 525 |
| 46 | ఆర్.మనోజ్ | తద్కపల్లి | 524 |
| 47 | టి.చారుహాసన్ | జగిత్యాల | 524 |
| 48 | డి.శరణ్య | జమ్మికుంట | 522 |
| 49 | వై.నిహారిక | జమ్మికుంట | 522 |
| 50 | ఎమ్. సృజన్‌రెడ్డి | జమ్మికుంట | 521 |
| 51 | కె.రాజు | జమ్మికుంట | 521 |
| 52 | ఎస్.భాను | తద్కపల్లి | 519 |
| 53 | బెజ్జారపు ఆదిత్య | కోరుట్ల | 518 |
| 54 | డి. రోహిణి | వేములవాడ | 517 |
| 55 | పి.క్రాంతివర్ధన్ | జమ్మికుంట | 514 |
| 56 | రిషివర్ధన్ | జమ్మికుంట | 513 |
| 57 | ఆడేపు శృతిక | కోరుట్ల | 513 |
| 58 | డి.విష్ణు | తద్కపల్లి | 512 |
| 59 | ఈ.కీర్తన | జమ్మికుంట | 511 |
| 60 | ఎ.విష్ణుసహస్ర | జమ్మికుంట | 510 |
| 61 | జి .కృష్ణచైతన్య | జమ్మికుంట | 510 |
| 62 | అర్గుల శివానీ | కోరుట్ల | 510 |
| 63 | గుగ్గిళ్ల రిషిత | కోరుట్ల | 509 |
| 64 | యస్.మౌనిక | జగిత్యాల | 509 |
| 65 | ఎమ్.సహస్ర | జమ్మికుంట | 508 |
| 66 | ఎమ్.సాయిచరణ్ | తద్కపల్లి | 508 |
| 67 | కె.నిశ్వంత్ | తద్కపల్లి | 507 |
